ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 02.02.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో శాంతి, భద్రతలు క్షీణించాయని, డ్రగ్ కల్చర్ పెరిగిపోతోందని ఈరోజు విడుదల చేసిన చార్జ్ షీట్ లో భారతీయ జనతా పార్టీ విమర్శించింది.

2. కేంద్ర బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా ఉందని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

3. శ్రీశైలం ఎడమగట్టు కాల్వ సొరంగం తవ్వకాన్ని ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించి శాస్త్రీయ పద్ధతిలో పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

4. మున్సిపాలిటి ఎన్నికల సమయంలో తమ ఏకాగ్రతను దెబ్బతీయడానికే ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కేసును ఉపయోగించుకుంటుందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శించారు.

**చార్జ్ షీట్**

రాష్ట్రంలో శాంతి, భద్రతలు క్షీణించాయని, డ్రగ్ కల్చర్ పెరిగిపోతోందని, ఎక్కడ చూసిన అవినీతి రాజ్యమేలుతోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనకు సంబంధించి బిజెపి ఈరోజు చార్జ్ షీట్ ను విడుదల చేసింది. హైదరాబాద్ లోని హరిత టూరిజం ప్లాజాలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చార్జీ షీట్ ను విడుదల

చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంపై ఈ చార్జ్ షీట్ లో బిజెపి తరుపున ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ...

బైట్ ... రామచందర్ రావు

ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి , తెలంగాణ మున్సిపాలిటి ఎన్నికల ఇంచార్జ్ ఆశీష్ షెల్లార్ , ఎన్నికల సహ ఇంచార్జ్ అశోక్ పరిమాని , మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎం.ఎస్.ఎం

**కిషన్ రెడ్డి**

కేంద్ర బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ... ఈ బడ్జెట్ ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని, రక్షణరంగాన్ని మరింత శక్తిమంతం చేస్తుందని , దేశంలో ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రకటిస్తే అందులో మూడు హైదరాబాద్ నుంచి ప్రారంభం కానున్నాయని , ఇది తెలంగాణ ప్రజలు గర్వించాల్సిన విషయం అని అన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న హైదరాబాద్ నగరానికి మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు రావడం సంతోషకరమని అన్నారు. కేంద్ర బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా , ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా, దేశంలో మౌలికవసతులకు పెద్దపీట వేసేలా ఉందని కేంద్ర మంత్రి ప్రశంసించారు.

జీఎస్

**ఉత్తమ్ కుమార్**

నిరంతర పర్యవేక్షణలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం తవ్వకాన్ని చేపట్టాలని , శాస్త్రీయ పద్ధతిలో, ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించి పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో పలు నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతిపై నిన్న అధికారులు , ఇంజినీర్లతో ఆయన సమీక్షించారు. సొరంగం నిర్మాణంలో ప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించిందని, సొరంగ మార్గం పూర్తి చేయడానికి చేపట్టిన హెలీబోర్న్ ఏరియల్ ఎలక్ట్రో మ్యాగ్నటిక్ సర్వే నివేదిక అందిందని మంత్రి వెల్లడించారు. పనులు పూర్తి చేయడానికి ప్రత్యేకంగా ఎస్సెల్బీసీకి ఒక డివిజన్ ఏర్పాటు చేయడంతో పాటు ఆపరేషన్ బృందానికి ప్రత్యేకంగా సీఈని నియమించాలని , సొరంగంలో పరిణామాలను అంచనా వేయడానికి భూ భౌతిక సాంకేతిక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

డెస్క్

పొన్నం ప్రభాకర్

వచ్చే మున్సిపాలిటి ఎన్నికల్లో హుస్నాబాద్ లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈరోజు పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ... హుస్నాబాద్ లో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. స్థానిక శాసన సభ్యుడిగా తాను చేస్తున్న అభివృద్ధికి తోడుగా తమ పార్టీ కౌన్సిలర్ లు ఉంటే మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.

పీటీసీ, సిద్దిపేట

**కేటీఆర్**

రాష్ట్రంలో మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్న సమయంలో క్షేత్రస్థాయిలో తమ ఏకాగ్రతను దెబ్బతీయడానికి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కేసును ఉపయోగించుకుంటోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.తారకరామారావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి

కే.చంద్రశేఖర్రావును నిన్న సిట్ అధికారులు విచారించిన తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సిట్ విచారణ అంతా డైవర్షన్ పాలిటిక్స్ అని ఆరోపించారు. సిట్ అధికారులు చట్టాన్ని గౌరవించకున్నా.. తాము మాత్రం బాధ్యత గల పార్టీ ప్రతినిధులుగా సహకరిస్తున్నామని చెప్పారు.

జీఎస్

**ప్రాక్టికల్ పరీక్షలు**

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఎంపిసి , బైపిసి గ్రూప్ లకు చెందిన 3 లక్షలకు పైగా విద్యార్థులు ఈ ప్రాక్టికల్స్ హాజరవుతున్నారు. మొత్తం 1,440 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా , అన్నీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డ్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నారు.

డెస్క్/పిటిసి, ఆసిఫాబాద్, సిరిసిల్ల

బీజేపీ ఎల్ఈడీ

రాబోయే మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భారతీయ జనతా పార్టీ వినూత్న పద్ధతిని అనసరిస్తోంది. ఎల్ఈడీ స్క్రీన్లతో కూడిన ప్రచార రథాలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను , స్థానిక సంస్థల స్థాయిలో బీజేపీ దృష్టికోణాన్ని ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ఈ ఎల్ఈడీ రథాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర మంత్రి ఆశిష్ షెల్లార్ , రాజస్థాన్ మాజీ మంత్రి అశోక్ పర్ణామి , రాజ్యసభ సభ్యురాలు రేఖా శర్మ , రాజ్యసభ మాజీ సభ్యులు జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాంచందర్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో మహిళా శక్తి

కీలక పాత్ర పోషిస్తుందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మహిళా కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు.

జీఎస్

**జీఎస్టీ**

జనవరి నెల జీఎస్టీ వసూళ్లలో తెలంగాణలో 5 శాతం వృద్ధి నమోదు అయ్యింది. దేశ వ్యాప్తంగా స్థూల జీఎస్టీ వసూళ్లు 6.2 శాతం పెరిగాయి. కేంద్ర ఆర్థికశాఖ నిన్న విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. గతేడాది జనవరితో పోలిస్తే తెలంగాణలో ఆదాయం 4 వేల 068 కోట్ల రూపాయల నుంచి 4 వేల 261 కోట్ల రూపాయలకు చేరి 5 శాతం వృద్ధిని నమోదు చేసింది.

డెస్క్

**ఆది శ్రీనివాస్**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ , ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్

పిటిసి, సిరిసిల్ల

**అసదుద్దీన్ ఒవైసీ**

BC, ఎస్సి, ఎస్టీ మైనారిటీల కోసం ఎంఐఎం పార్టీ పని చేస్తుందని ఆపార్టీ అధ్యక్షుడు , హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిన్న సాయంత్రం నల్లగొండలో ఆయన మాట్లాడుతూ... ఎంఐఎం మద్దతుతోనే నల్లగొండలో మేయర్ ఎన్నిక జరుగుతుందని దీమా వ్యక్తం చేశారు.

పీటీసీ, నల్లగొండ

**హరీష్ రావు**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలను బీఆర్ఎస్ శాసన సభ్యులు హరీష్ రావు తప్పుబట్టారు. కోర్టు తీర్పు రాకముందే 'ఇల్లీగల్' అని ప్రకటించడం రాజ్యాంగ విరుద్ధమని , పోలీసుల పని విచారణ మాత్రమే , తీర్పులు కోర్టులు ఇవ్వాలని అన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ప్రకారం కోర్టు నిర్ధారించే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా చూడకూడదని స్పష్టం చేశారు.

డెస్క్

బడ్జెట్

అమెరికా-భారత వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక ( USISPF) కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించింది. ఇది భారతదేశ పోటీతత్వాన్ని బలోపేతం చేసే , పెట్టుబడిని పెంచే, వ్యాపార సౌలభ్యాన్ని పెంచే ప్రగతిశీల, సమగ్రమైన రోడ్‌మ్యాప్‌గా అభివర్ణించింది. వాణిజ్య సులభతరం , కస్టమ్స్ ఆధునీకరణ, సుంకాల హేతుబద్ధీకరణ , బ్యాంకింగ్ రంగ సంస్కరణలు , వ్యూహాత్మక రంగాల మద్దతుపై బడ్జెట్ బలమైన దృష్టి పరిశ్రమ ప్రాధాన్యతలు దగ్గరగా ఉందని , ఆకర్షణీయమైన ప్రపంచ పెట్టుబడి గమ్యస్థానంగా భారతదేశం యొక్క స్థానాన్ని బలోపేతం చేస్తుందని USISPF ఒక ప్రకటనలో తెలిపింది.

ఎన్ఓఏ

**ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం**

ఈరోజు "ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం" జరుపుకుంటున్నారు. పర్యావరణ సమతుల్యతలో చిత్తడి నేలల ప్రాముఖ్యతను వివరించడం , వాటి సంరక్షణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ రోజు ప్రధాన ఉద్దేశ్యం. 1971 ఫిబ్రవరి 2న ఇరాన్‌లోని రామ్‌సర్ నగరంలో చిత్తడి నేలల సంరక్షణ కోసం ఒక అంతర్జాతీయ ఒప్పందం కుదిరింది. దీనినే "రామ్‌సర్ ఒప్పందం" అంటారు.

జీఎస్

**ఫర్టిలైజర్ యాప్**

రైతులు తమకు అవసరమైన ఎరువులను ఇకపై యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అఫ్జల్ బేగం తెలిపారు. ఈ యాప్ లో జిల్లాలోని మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలు కనిపిస్తాయన్నారు. యాప్ పై అవగాహన కల్పించేందుకు డీలర్లు , సహకార సంఘాల వద్ద సలహా కేంద్రా ల్ని ఏర్పాటు చేసి , ప్రతీ కేంద్రంలో ఓ వ్యక్తిని నియమిస్తామని పేర్కొన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల